వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 186 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు










-ముఖ్యఅతిథిగా పాల్గొన్న తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి, తరిగొప్పుల అమరేందర్, లక్ష్మి, శ్యామ్ , శ్రీనివాస్, తదితరులు

ప్రజా స్వచ్ఛ హైదరాబాద్

లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినము సందర్భంగా ఆయన విశ్వసులు ఘనంగా ఆర్ కె నగర్ లో పాస్టర్ ఎం మార్క్ గారి ఆధ్వర్యంలో నిన్న ఏసు క్రీస్తు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు .. ఈ సందర్భంగా పాస్టర్లు మరియు తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి గారు మరియు అమరేందర్ , లక్ష్మీ గారు , యేసు గారు , శ్యామ్ గారు, అధ్యక్షులు శ్రీనివాస్ గారు, అందరూ ఆర్కే నగర్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చిలో ప్రార్థన చేసి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా అతిపెద్దగా పండుగ క్రిస్మస్ అన్నారు విశ్వశాంతి దూత దేవుని కుమారుడు భూమి మీద అడుగుపెట్టిన శుభదినం అన్నారు . ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పరమత సహనం దైవచింతన అలవాటు చేసుకోవాలని కోరారు .. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న

ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 185 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-




# మెదక్ చర్చితో గొప్ప అనుబంధం





- ఆ స్ఫూర్తితోనే ఉపాధి హామీ చట్టం అమలు
- ఇందిరమ్మ ఇండ్లు దళిత, గిరిజన క్రిస్టియన్లకు అత్యధికం
- పీసీసీ ప్రెసిడెంట్‌గా వచ్చినప్పుడే చెప్పా సీఎం హోదాలో వస్తానని
- రూ.750 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఏడుపాయలలో ప్రత్యేక పూజలు..మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

మెదక్

వందేండ్ల క్రితం ప్రఖ్యాత మందిరాన్ని నిర్మించడంలో భాగస్వామ్యమైన ప్రజలకు భోజనం పెట్టిన మెదక్ చర్చి దేశంలోనే గొప్పదిగా కీర్తించబడుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఉపాధి హామీ చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చిందని అన్నారు. బుధవారం ఆయన -మిగతా 3 లో



## సినీ పరిశ్రమ ఏపీకి వెళ్లాలని కాంగ్రెస్ కోరుకుంటున్నది

- రాహుల్ పంచతీర్థాలు తిరగాలి
- కిషన్ రెడ్డి జాతీయ అధ్యక్షుడయితే సంతోషమే
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజరు

హైదరాబాద్

తెలంగాణ నుంచి తెలుగు సినీ పరిశ్రమ ఏపీకి వెళ్లిపోవాలని కాంగ్రెస్ కోరుకుంటున్నదని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజరుకుమార్ విమర్శించారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ చేసిన పాపాలు పోవాలంటే రాహుల్‌గాంధీ పంచతీర్థాలు తిరగాలని సూచించారు -మిగతా3 లో

## కజకిస్థాన్‌లో కుప్పకూలిన విమానం



- 38 మంది మృతి
- పక్షి ఢీకొనటం వల్లే ప్రమాదమా..?

బాకు

కజకిస్థాన్ లో ఘోర ప్రమాదం జరిగింది. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ ప్రయాణికుల విమానం అక్టౌ సమీపంలో కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో 38 మంది చనిపోయినట్టు అధికారవర్గాలు తెలిపాయి. ప్రమాద సమయంలో విమానంలో 67 మంది ప్రయాణికులు, -మిగతా 3 లో



## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు?

- ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసులో
- దాన కిషోర్ వాంగ్మూలం రికార్డు
- దీని ఆధారంగానే కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు?

-హైదరాబాద్

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసుకు సంబంధించి రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ వాంగ్మూలాన్ని ఏసీబీ అధికారులు నమోదు చేశారు. గతంలో ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణకు సంబంధించి హెచ్‌ఎండీఏకు చెందిన ఐఓబీ ఖాతా నుంచి రూ.54.88 -మిగతా 3 లో

## శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల పరిహారం

**అల్లు అర్జున్ రూ. కోటి, దర్శకుడు రూ.50 లక్షలు నిర్మాతలు మరో ,రూ.50 లక్షలు**

- ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజుకు చెక్కులు అందజేసిన అల్లు అరవింద్
- నేడు సీఎంతో సినీ ప్రముఖుల భేటీ
- కిమ్స్ ఆస్పత్రిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం పై వివరణ




హైదరాబాద్

ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద డిసెంబర్ 4న రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ కు గాయాలవగా.. ప్రస్తుతం శ్రీతేజ్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, నిర్మాత అల్లు అరవింద్ తో కలిసి కిమ్స్ ఆస్పత్రిలో శ్రీతేజ్‌ను పరామర్శించారు. కుటుంబసభ్యులు, డాక్టర్లతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవతి కుటుంబానికి పుష్ప టీం రూ.2 కోట్లు పరిహారం ప్రకటించింది. అల్లు అర్జున్ రూ.కోటి, సుకుమార్ రూ.50 లక్షలు, మైత్రీ మూవీ మేకర్స్ రూ.50 లక్షలు ప్రకటించగా.. పరిహారం చెక్కులను అల్లు అరవింద్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుకు అందజేశారు. -మిగతా 3 లో



## ఆ పథకాల్లేవు

- ఆప్ ప్రకటించిన రెండు పథకాలపై రెండు ప్రభుత్వ విభాగాల పబ్లిక్ నోటీసులు
- పౌరులు అప్రమత్తంగా ఉండాలంటూ పత్రికా ప్రకటనలు
- బీజేపీ ఒత్తిడితోనే ఇదంతా.. : ఆప్
- ప్రజలను మోసం చేస్తున్న ఆప్ : బీజేపీ

న్యూఢిల్లీ:

ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్దీ.. రాజకీయం మరింత వేడెక్కుతున్నది. ఇక్కడ అధికార ఆప్ ప్రకటించిన రెండు పథకాలు ఇప్పుడు చర్చకు దారి తీస్తున్నాయి. ఆప్, బీజేపీల మధ్య మాటల యుద్ధానికి తెర లేపాయి. ఈ పథకాలేవి లేవనీ, ప్రభుత్వం వీటిని -మిగతా 3 లో



## ప్రత్యేక సాయం చేయండి

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన
- ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులతో భేటీ

న్యూఢిల్లీ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో ధన్యవాదాలతో సరిపెట్టుకున్నారు. బుధవారం ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, కుమార స్వామిలకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి మద్దతుగా నిలిచారని తెలిపారు -మిగతా 3లో

## తెలంగాణలో రాబోయే రెండు రోజుల్లో మోస్తారు వర్షాలు..!

- బుధవారం హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వర్షం కురిసింది.



-హైదరాబాద్

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దీని ప్రభావం తెలంగాణపై కూడా చూపనుంది. దీంతో రానున్న రెండు రోజుల పాటు ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో రాష్ట్రంలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో బుధవారం హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వర్షం కురిసింది. ములుగు, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, నల్లగొండ జిల్లాల్లో పలుచోట్ల చిరు జల్లులు కురిశాయి. నల్లగొండ జిల్లా మాటూరులో 1.1 సెం.మీ, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా ఇల్లందులో 1.1 సెం.మీ వర్షం కురిసింది. వాతావరణ శాఖ అంచనాలకు భిన్నంగా బంగాళాఖాతంలో -మిగతా 3 లో

## పార్లమెంట్ సాక్షిగా.. నిప్పంటించుకుని ఆత్మాహత్యాయత్నం

-95 శాతం గాయాలతో విషమ పరిస్థితి



న్యూఢిల్లీ

ఏం కష్టమెచ్చిందో ఏమో.. ఒక వ్యక్తి ఏకంగా పార్లమెంట్ ముందే నిప్పు అంటించుకుని ఆత్యాహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు, రైల్వే పోలీసులు అతన్ని ఆస్పత్రికి తరలించారు. 95 శాతం గాయాలైన అతని పరిస్థితి విషమంగా ఉందని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రి వైద్యులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో పార్లమెంట్‌కు ఎదురుగా ఉండే రైల్వే భవన్ సమీపంలోని పార్క్‌లో నిప్పు అంటించుకుని పార్లమెంట్ వైపు పరుగులు తీస్తుండగా ఇతన్ని రక్షించారు. ఆస్పత్రికి తరలించారు. బాధితుడి వద్ద పాక్షికంగా కాలిపోయిన రెండు పేజీల సూసైడ్ నోట్‌ను గుర్తించారు. ఉత్తరప్రదేశ్‌లోని భాగ్‌పట్‌కు చెందిన జితేంద్రగా బాధితుడ్ని గుర్తించారు. కుటుంబ సమస్యలతో ఈ దారుణానికి పాల్పడినట్టు భావిస్తున్నారు. ప్రస్తుతం పార్లమంట్ సమావేశాలు జరగడం లేదు. శీతాకాల సమావేశాలు ఈ నెల 20తో ముగిసాయి.

## పదేండ్లపాటు క్రిస్మస్ తోఫా ఇచ్చాం

- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు
- ప్రపంచంలోనే ఎక్కువమంది నిర్వహించుకునే పండుగ క్రిస్మస్



-సిద్దిపేట

ప్రపంచంలోనే అతి ఎక్కువమంది నిర్వహించుకునే పండుగ క్రిస్మస్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేటలోని సీఎస్ఐ చర్చిలో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి వారిని ప్రేమించి, వారికి సహాయం చేయడంతోనే జన్మ ధన్యమవుతుందని ఏసు బోధనలో ముఖ్యమైనదని, క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక్క వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లపాటు క్రిస్మస్ తోఫాను అందించామన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని కొనసాగించలేదని, కులమేదైనా, మతమేదైనా దేశమేదైనా అందరూ సమానమేనన్నారు. కొంతమంది వ్యక్తులు కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టి విడదీస్తున్నారని అన్నారు. విజ్ఞులైన వారంతా ఒక్కటిగా ఉండి, దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, చర్చి ఫాదర్ ఆంటోనీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు స్కూటీలు ఎక్కడున్నాయి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



-మెదక్

కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మెదక్ చర్చి వంద సంవత్సరాల ఉత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమె క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ప్రకటిస్తారని, కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ప్రజలు ఆశించారన్నారు. కానీ రేవంత్ రెడ్డి అలాంటి ఆలోచన చేయడం లేదని వ్యాఖ్యానించారు. మహాలక్ష్మీ పథకం కింద నెలకు రూ. 2500 చెల్లించకపోవడంతో ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇప్పటికీ రూ. 30 వేలు బాకీ పడిందని వివరించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎక్కడున్నాయని అడిగారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, యాదవరెడ్డి, నేతలు మేడే రాజీవ్ సాగర్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎలా బయటపడదాం?

- అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలపై పక్షాల భేటీలో చర్చ
- ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉండాలి : ఎన్డీఏ పక్షాలకు అమిత్ షా నిర్దేశం



న్యూఢిల్లీ

అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఈ అంశం నుంచి ఎలా బయటపడదామని ఎన్డీఏ పక్షాలు సమాలోచన చేశాయి. సమావేశంలో బీహార్‌లోని జేడీయూ, హెచ్‌ఏఎం వంటి పార్టీలు అమిత్ షాను బహిరంగంగా ప్రశ్నించకపోయినా, లోలోపల మాత్రం విముఖత వ్యక్తం చేశాయి. అయితే ఈ అంశంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని ఎన్డీఏ పక్షాలను అమిత్ షా నిర్దేశించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా బుధవారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, టీడీపీ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జేడీయూ నేత, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ అధ్యక్షురాలు, కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్, జేడీఎస్ నేత, కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) నాయకుడు జితన్ రామ్ మాంఝీ, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా, భరత్ ధర్మ జనసేన అధ్యక్షుడు తుషార్ వెల్లపల్లి తదితరులు పాల్గొన్నారు. రాజకీయ వ్యూహాల చుట్టూ చర్చలు జరిగినట్టు తెలుస్తోంది. ఎన్డీఏలో సమన్వయాన్ని బలోపేతం చేయడంపై కూడా చర్చలు జరిగాయి. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్, ఇతర పార్టీలు చేస్తున్న ఆందోళన నుంచి బయటపడాలని, ప్రభుత్వ సానుకూల విధానాలు, చొరవలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని ఎన్డీఏ నాయకులకు అమిత్ షా సూచించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పార్లమెంటు ఉభయ సభలలో రాజ్యాంగ దినోత్సవం రోజున జరిగిన నిర్మాణాత్మక చర్చల ప్రాముఖ్యతను ఈ సమావేశం నొక్కిచెప్పింది. వాజ్‌పేయి జయంతి సందర్భంగా భవిష్యత్ సమావేశాలను ఏర్పాటు చేయడంతో ఆయన వారసత్వాన్ని స్మరించుకోవాలని కూటమి నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రాష్ట్రంలో ఏ విధంగా ముందుకు తీసుకుని వెళ్ళాలనే అంశాలపై చర్చించినట్టు సమాచారం. ఈ సమావేశంలో వన్ నేషన్ %-% వన్ ఎలక్షన్, వక్ఫ్ బోర్డ్ అంశాలు చర్చకు రాలేదని నేతలు పేర్కొన్నారు.

# మూడు ముళ్లబంధం పెటాకుల్లా

## మారటానికి కారకులెవరు..?

-తెంచుకుంటే తెగిపోతుందా..!

-ఆత్మహత్యలకు కారణాలు అనేకం



న్యూఢిల్లీ:

'వివాహ సంబంధమైన సమస్యలతో ప్రతి సంవత్సరం సుమారు లక్ష మంది పురుషులు ఆత్మహత్య చేసుకుంటున్నారు'%ొ%బెంగళూరు టెకీ అతుల్ సుభాష్ ఆత్మహత్య ఘటన తర్వాత పలు టీవీ ఛానల్స్ యాంకర్లు, పురుష హక్కుల కార్యకర్తలు సోషల్ మీడియాలో ఈ తరహాలో పుంఖానుపుంఖాలుగా పోస్టులు పెడుతున్నారు. సుభాష్ మరణం, ఆత్మహత్యకు ముందు ఆయన రాసిన లేఖలపై దేశవ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరుగుతోంది. దేశంలో లింగ వివక్ష చట్టాలు అమలవుతున్నాయని ఆరోపిస్తూ పురుష హక్కుల కార్యకర్తలు ప్రచారం మొదలెట్టారు. భర్త, అతని కుటుంబసభ్యుల క్రూరత్వంపై నమోదు చేసే భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 85, సెక్షన్ 86లను వారు నిరసించారు. ఫెమినిజం, మహిళా సాధికారత అనేవి మితిమీరిపోయాయని ఆరోపించారు. అసలు మహిళల రక్షణ కోసం ప్రత్యేకించి చట్టాలే అవసరం లేదని వాదించారు. అయితే ప్రభుత్వ గణాంకాలు వీరి వాదనతో ఏకీభవించడం లేదు. లైంగిక దాడులు, పని ప్రదేశంలో, వీధుల్లో జరుగుతున్న లైంగిక వేధింపులు, గృహ హింస%ొ%ఇలా ఏ విషయంలో చూసినప్పటికీ దేశంలో మహిళలపై హింస కొనసాగుతూనే ఉన్నదని గణాంకాలు స్పష్టంగా చెబుతున్నాయి. ఆత్మహత్యకు పాల్పడే వారు సామాజిక, సాంస్కృతిక, వ్యవస్థీకృత, ఆర్థిక పరిస్థితులతో ప్రభావితులవుతారు. అయినప్పటికీ ఆత్మహత్యలపై నివేదికలు అందజేసే జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) తరచుగా ఏదో ఒక కారణాన్ని మాత్రమే చూపుతుంటుంది. ఎన్‌సీఆర్‌బీ సమాచారాన్ని కూలంకషంగా పరిశీలిస్తే కీలక అంశాలు వెలుగు చూశాయి. 2015-22 మధ్యకాలంలో%ొ%అంటే ఎనిమిది సంవత్సరాలలో సగటున ఏటా 1,01,188 మంది పురుషులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇదే కాలంలో బలవన్మరణానికి పాల్పడిన మహిళల సంఖ్య ఏటా సగటున 43,314 మాత్రమే. అంటే ప్రతి లక్ష మంది పురుషులకు 14.2 మంది, ప్రతి లక్ష మంది మహిళలకు 6.6 మంది స్త్రీలు ఆత్మహత్య చేసుకున్నారు. పురుషులైనా, మహిళలైన ఆత్మహత్య చేసుకోవడానికి ప్రధాన కారణం కుటుంబ సమస్యలే. దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల్లో 23.06 శాతం ఈ కోవలోనివే. అయితే 'కుటుంబ సమస్యలు' అంటే ఏమిటో ఎన్‌సీఆర్‌బీ స్పష్టమైన నిర్వచనం ఇవ్వలేదు. ఎవరికి వారు అర్థం చెప్పుకోవాల్సిందే. ఆత్మహత్యలకు దారి తీస్తున్న మరో ముఖ్య కారణం అనారోగ్యం. 23.05 శాతం ఆత్మహత్యలకు కారణం అనారోగ్యమే. వివాహ సంబంధమైన అంశాలు మూడో స్థానంలో ఉన్నాయి. ఆత్మహత్య చేసుకున్న పురుషుల్లో 3.28 శాతం, మహిళల్లో 9.66 శాతం మంది వివాహ సంబంధమైన సమస్యలతో తనువు చాలించారు. 'వివాహ సంబంధమైన అంశాల'ను ఎన్‌సీఆర్‌బీ ఐదు ఉప కేటగిరీలుగా విభజించింది. అవి%ొ%వివాహం కుదరకపోవడం, కట్నం వివాదాలు, వివాహేతర సంబంధాలు, విడాకులు, ఇతర కారణాలు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో వివాహ సంబంధమైన అంశాల కారణంగా 26,588 మంది పురుషులు, 33,480 మంది మహిళలు ప్రాణాలు తీసుకున్నారు.

# యుద్ధాలు వద్దు..శాంతే ముద్దు

- పోప్ ఫ్రాన్సిస్ క్రిస్మస్ సందేశం



వాటికన్

: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పోప్ ఫ్రాన్సిస్ బుధవారం ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చారు. వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ బాసిలికా బాల్కనీ నుంచి వేలాది మంది ప్రజలకు ఆయన సంప్రదాయ సందేశాన్ని అందిస్తూ రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రస్తావించారు. మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధానికి స్వస్తి చెప్పేందుకు రెండు దేశాలు చర్చలు జరపాలని పిలుపునిచ్చారు. 'యుద్ధం కారణంగా అతలాకుతలమవుతున్న ఉక్రెయిన్‌లో ఆయుధ శబ్దాలు ఆగిపోవాలి. న్యాయసమ్మతమైన, చిరకాల శాంతి కోసం రెండు దేశాలు సంప్రదింపులు జరపాలి' అని ఆకాంక్షించారు. క్రిస్టమస్ రోజున ఉక్రెయిన్‌పై రష్యా దాడులు జరిపిన నేపథ్యంలో పోప్ ఇచ్చిన సందేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉక్రెయిన్ ఇంధన గ్రిడ్‌ను లక్ష్యంగా చేసుకొని రష్యా జరిపిన దాడిలో అనేక మంది గాయపడ్డారు. లెబనాన్, మాలీ, మొజాంబిక్, హైతీ, వెనిజులియా, నికరాగ్వువా సహా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న రాజకీయ, సామాజిక, సైనిక ఘర్షణలకు స్వస్తి చెప్పాలని 88 సంవత్సరాల పోప్ ఫ్రాన్సిస్ ఉద్బోధించారు. యుద్ధాల గురించి, పాఠశాలలు, ఆస్పత్రులపై జరుగుతున్న బాంబు దాడులను గురించి ఆలోచించాలని ఆయన ఈ సందర్భంగా క్రైస్తవులను కోరారు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న సైనిక దాడులను పోప్ ఇటీవల తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయిల్ చర్యను క్రూరత్వంగా ఆయన గత వారం అభివర్ణించారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్న మిగిలిన ఇజ్రాయిలీలను విడుదల చేయడం కోసం ఇజ్రాయిల్-హమాస్‌లు కాల్పుల విరమణ పాటించాలని కోరారు. గాజాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని అంటూ చర్చలు, శాంతి స్థాపనకు మార్గం సుగమం చేయాలని పోప్ సూచించారు.

# మెదక్ చర్చితో గొప్ప అనుబంధం

(మొదటి తరువాయి)



మెదక్ జిల్లాలో పర్యటించారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ్మా, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు సీఎంకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలను సమర్పించి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. రూ.750 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిద అభివృద్ధి పనులకు ఆయన అక్కడే శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి మెదక్ చర్చి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ చర్చి పాస్టర్లు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వందేండ్ల చరిత్ర కలిగిన మెదక్ చర్చి దేశంలోనే గొప్ప దేవాలయంగా పరిఢవిల్లుతోందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. చర్చి ఖ్యాతిని మరింత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మెదక్ చర్చితో తనకు గొప్ప అనుబంధముందన్నారు. టీపీసీసీ ప్రెసిడెంట్ అయ్యాక ఇక్కడికి వచ్చానని%ొ% ఏడాదయ్యాక సీఎం హెూదాలో తిరిగి చర్చికి వస్తానని అప్పుడే భక్తులకు మాట ఇచ్చానని గుర్తు చేశారు. మెదక్ చర్చి వందేండ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రభువు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. పేదల ప్రభుత్వం ఉన్నప్పుడే ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్ వంటి పథకాలు అమలవుతాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దళిత, గిరిజన క్రిస్టియన్లకు అత్యధికంగా ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని హామీ ఇచ్చారు. హెల్త్, ఎడ్యుకేషన్ రంగాల్లో క్రిస్టియన్ మిషనరీలు చేస్తున్న సేవల మాదిరే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదల కోసం సంక్షేమ పథకాల్ని అమలు చేస్తోందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య సేవలందిస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 బోనస్, రూ.21 వేల కోట్ల రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి విషయంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, ఇంచార్జి మంత్రి కొండా సురేఖ అండగా ఉంటూ అభివృద్ధికి పాటు పడతారని భరోసా ఇచ్చారు.

**రూ.750 కోట్లతో అభివృద్ధి పనులు**

ఏడుపాయల దర్శనం సందర్భంగా రూ.750 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. మెదక్ ఇందిరా శక్తి భవన నిర్మాణానికి రూ.5 కోట్లు, ఏడుపాయలలో బీటీ రోడ్లు, డివైడర్లు, హైమాక్స్ లైట్ల ఏర్పాటుకు రూ.35 కోట్లు, గిరిజన తండాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.45.32 కోట్లు, ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణం కోసం రూ.7.44 కోట్లు, శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న మెదక్ చర్చి అభివృద్ధికి రూ.29.18 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం రూ.203 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లాల్లోని స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.100 కోట్ల చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, ఎంపీలు రఘు నందన్‌రావు, సురేష్‌షెట్కార్, ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్‌రావు, సంజీవరెడ్డి, మదన్‌మోహన్ రావు, మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తమరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, గ్రంథాలయ చైర్మెన్ సుహాసినిరెడ్డి, కలెక్టర్ రాహుల్‌రాజ్, మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్ పాల్గొన్నారు.

**సీఎం పర్యటనతో గేట్లకు తాళాలు..**

సీఎం రేవంత్‌రెడ్డి మెదక్ చర్చిలో జరుగుతున్న శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతున్న సందర్భంగా చర్చి గేట్లను మూసేసి తాళాలేశారు. రద్దీ ఎక్కువైతే బందోబస్తుకు ఇబ్బంది కలుగుతుందని పోలీసులు భక్తులు చర్చిలోపలికి వెళ్లకుండా నియంత్రించారు. దీంతో కొందరు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రిస్మస్ పండగతో పాటు వందేండ్లు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా మెదక్ చర్చిని సందర్శించేందుకు భక్తులు అధికంగా వచ్చారు. సీఎం వచ్చిన సమయంలో గేట్లు మూసి నియంత్రించడంతో బయటే ఉండిపోయిన వాళ్లు పోలీసులపై మండిపడ్డారు.

# ఆ పథకాల్లేవు

(మొదటి తరువాయి)

నోటిఫై చేయలేదనీ, తప్పుదారి పట్టించే పథకాల పట్ల జాగ్రత వహించాలంటూ ప్రజలను హెచ్చరిస్తూ ఢిల్లీలోని రెండు ప్రభుత్వ విభాగాలు పత్రికల్లో పబ్లిక్ నోటీసు యాడ్స్ ద్వారా వివరించాయి. ఈ రెండు పథకాలు.. ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన. వీటి పైనే ఇప్పుడు ఢిల్లీలో చర్చ నడుస్తున్నది. అర్హులైన మహిళలకు నెలకు రూ.2100 అందించే పథకం మహిళా సమ్మాన్ యోజన. దీనికి సంబంధించి నమోదు ప్రక్రియను ఇటీవల ఆప్ అధినేత కేజ్రీవాల్, ఢిల్లీ సీఎం అతిశీలు ప్రారంభించారు. ఇక, 60 ఏండ్లు పైబడినవారికి ఉచిత ఆరోగ్య సంరక్షణను కల్పించేది సంజీవని యోజన. అయితే, ఈ రెండు పథకాలూ అమలులో లేవనీ, ఈ స్కీమ్‌లకు సంబంధించి ఎవరికీ వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని హెచ్చరిస్తూ ఢిల్లీ ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, మహిళా, శిశు అభివృద్ధి విభాగాలు పబ్లిక్ నోటీసులను ప్రచురించాయి. ఈ రెండు పథకాలను కేజ్రీవాల్ అధికారికంగా ప్రకటించారని ఆప్ అంటున్నది. ద్వేషాన్ని నింపుకొని ఉన్న బీజేపీ ఇప్పుడు మహిళలు, వృద్ధులనూ వ్యతిరేకిస్తున్నదని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజరుసింగ్ ఆరోపించారు. ఆ పార్టీ ఒత్తిడితోనే ప్రకటనలు వెలువడ్డాయనీ, అధికారులపై చర్యలుంటాయని వివరించారు. ఈ విషయంపై కేజ్రీవాల్ ఎక్స్ వేదికగా స్పందించారు. రెండు పథకాల ప్రకటనతో బీజేపీ విలవిలలాడుతున్నదని వివరించారు. ''వారు ఒక కల్పిత కేసులో రానున్న రోజుల్లో అతిశీని అరెస్ట్ చేయాలని ప్లాన్ చేశారు. దానికి ముందు, సీనియర్ ఆప్ నేత ఇండ్లల్లో సోదాలు జరుగుతాయి" అని ట్వీట్‌లో ఆయన పేర్కొన్నారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలను మోసం చేస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని బీజేపీ నాయకులు అన్నారు.

## తెలంగాణలో రాబోయే రెండు రోజుల్లో మోస్తారు వర్షాలు..!

(మొదటి తరువాయి)

అల్పపీడనం కదులుతోంది. ప్రస్తుతం దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు సమీపాన తీవ్ర అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ నైరుతిగా పయనించి దక్షిణ కోస్తా తీరం వైపు క్రమంలో బలహీనపడుతుందని అంచనాలు ఉన్నాయి. ఇక, తీవ్ర అల్పపీడనం కారణంతో బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. వారం రోజులకు పైగా వదలకుండా, విడవకుండా ఉన్న ముసురు రైతులకు ముప్పుగా మారింది.

## ప్రత్యేక సాయం చేయండి

(మొదటి తరువాయి)

. ప్రధాని నివాసంలో ఆయనతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. 45 నిమిషాల పాటు జరిగిన ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఆర్థిక అంశాలు, సమస్యలు వంటి అంశాలపై చర్చించారు. పోలవరం, అమరావతి పనులు మళ్లీ ప్రారంభించిన విషయాన్ని ప్రధాని మోడికి వివరించారు. పనులు వేగంగా సాగేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఏపీకి కీలకమైన ఆ రెండు ప్రాజెక్టులు గాడిన పెట్టడానికి ఆర్థిక సాయం చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. 94 కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి గత ప్రభుత్వం నిధులు దారి మళ్లించిన విషయాన్ని, దానివల్ల జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో 74 పథకాలను తిరిగి ప్రారంభించామని అన్నారుఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అంశాన్ని ప్రధాని మోడీకి సీఎం చంద్రబాబు వివరించారు. ఆ ప్రాజెక్టుకు అవసరమైన ముడి ఖనిజం సరఫరా అయ్యేలా చేడాలని ప్రధానిని కోరారు.

## 'తప్పుడు కేసులో ఆతిశీని అరెస్ట్ చేయొచ్చు'

-సమాచారం అందిందని కేజ్రీవాల్ ఆరోపణ
-ఆప్‌ను పక్కదారి పట్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తూంది
-విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్




**న్యూఢిల్లీ**

బీజేపీ ప్రోద్బలంతో కేంద్ర దర్యాప్తు సంస్థలు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీని తప్పుడు కేసులోఅరెస్టు చేయవచ్చుని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బుధవారం అనుమానం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులో అతిశీని అరెస్టు చేయాలని దర్యాప్తు సంస్థలను బీజేపీ ఆదేశించినట్టు తమకు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందిందని విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రచారం చేయకుండా ఆప్‌ను పక్కదారి పట్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు. మరోవైపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నిక నేపథ్యంలో కేజ్రీవాల్ పోటీ చేస్తున్న నియోజకవర్గంలో మహిళలకు రూ.1100 చొప్పున బీజేపీ నగదును పంపిణీ చేస్తోందని ఢిల్లీ సీఎం, ఆప్ సీనియర్ నేత ఆతిశీ బుధవారం ఆరోపించారు.

## సినీ పరిశ్రమ ఏపీకి వెళ్లాలని కాంగ్రెస్ కోరుకుంటున్నది

(మొదటి తరువాయి)

. అవి ఎక్కడున్నాయో ఆయనకు తెలుసా అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ ఘాట్ వద్ద కొత్తగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. అంబేద్కర్ విగ్రహం కేసీఆర్ ఏర్పాటు చేశారని అక్కడకు పోకపోవడం సరిగాద న్నారు. ఆ విగ్రహం ప్రజల డబ్బులతో పెట్టింది కాదా? అని ప్రశ్నించారు. అల్లు అర్జున్‌పై సీఎం స్థాయిలో అసెంబ్లీలో మాట్లాడిన అవసరం లేదన్నారు. దాని వెనుకున్న మత లబేంటో సీఎం బయటపెట్టాలని సంజరు డిమాండ్ చేశారు. సినీ పరిశ్రమ ఏపీకి వెళ్తే తెలంగాణకు నష్టం జరుగుతుందన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వస్తుందని ప్రచారం జరుగుతోందని మీడియా ప్రతి నిధులు అడిగిన ప్రశ్నపై స్పందిస్తూ..కిషన్ రెడ్డి జాతీయ అధ్యక్షులైతే సంతోషమేనని చెప్పారు.

## కజకిస్థాన్‌లో కుప్పకూలిన విమానం



(మొదటి తరువాయి)

ఐదుగురు సిబ్బందితో కలిపి మొత్తం 72 మంది ఉన్నారు. వీరిలో 29 మందిని ప్రాణాలతో బయటపడినట్టు కజకిస్థాన్ ఆరోగ్య శాఖ మంత్రి వెల్లడించారు. అజర్‌బైజాన్‌లోని బాకు నుంచి బయల్దేరిన ప్రయాణికుల విమానం రష్యా రిపబ్లిక్ చెచెన్యా రాజధాని గ్రోజ్నీ వైపు వెళ్తుండగా ప్రమాదానికి గురైంది. గ్రోజ్నీలోని దట్టమైన మంచు కారణంగా దానిని దారి మళ్లించారు. ఈ క్రమంలోనే అక్టౌ ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తూ ప్రమాదవశాత్తూ కూలిపోయింది. దాంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదానికి ముందు ఎయిర్‌పోర్ట్‌పైన విమానం పలుమార్లు గిరగిరా తిరిగి, నేల కూలిందని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ దృశ్యాలు నెట్టింట్లో వెలుగులోకి వచ్చాయి. అయితే ఈ ప్రమాదానికి పక్షి కారణమన్న కథనాలు వస్తున్నాయి.

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు?

(మొదటి తరువాయి)

కోట్లను ఎఫ్‌ఈఓ విదేశీ కంపెనీకి బదిలీ చేశారంటూ ఇందులో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగిందని దాన కిషోర్.. ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా ఈనెల 19న గత ప్రభుత్వంలోని మునిసిపల్ వ్యవహారాల మంత్రి కేటీఆర్, అప్పటి హెచ్‌ఎండీఏ కమిషనర్ అరవింద్‌కుమార్, హెచ్‌ఎండీఏ సీఈఓ బీఎల్‌ఎన్ రెడ్డిల పైన ఏసీబీ అధికారులు నాలుగు సెక్షన్ల కింద కేసులను నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే, కేటీఆర్‌ను ఈనెల 30 వరకు అరెస్టు చేయరాదంటూ ఈనెల 20న హైకోర్టు.. ఏసీబీకి ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో, దర్యాప్తును కొనసాగించటానికి గ్రీన్‌సిగల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో, తాజాగా దాన కిషోర్ నుంచి స్టేట్‌మెంట్‌ను నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. దాని ఆధారంగా ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా పేర్కొనబడిన కేటీఆర్‌తో పాటు సీనియర్ ఐఏఎస్ అరవింద్‌కుమార్, చీఫ్ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డిలకు ఒకట్రెండ్రోజులలో నోటీసులు జారీ చేసి వారిని విచారించటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది. మరోవైపు, ఈ కేసులో ఏసీబీ నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా కేటీఆర్‌పై పీఎంఎల్‌ఏతో పాటు ఫెమా ఉల్లంఘనల కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు.. తాము కూడా ఇందులో పేర్కొనబడిన నిందితులను విచారించటానికి సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.

## శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల పరిహారం

(మొదటి తరువాయి)





ఈ మేరకు అల్లు అరవింద్, దిల్ రాజు కలిసి శ్రీతేజ్ కుటుంబసభ్యులకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీతేజ్ కుటుంబానికి మా తరపున మొత్తం రూ.2 కోట్ల పరిహారం అందజేస్తున్నామని.. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని అల్లు అరవింద్ అన్నారు. శ్రీతేజ్ త్వరలోనే పూర్తిగా కోలుకుంటున్నామని ఆశిస్తున్నామన్నారు. అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ..శ్రీతేజ్ త్వరగా కోలుకుంటున్నాడు. నిన్నటి నుంచి ఇప్పటివరకు రికవరీ వేగంగా ఉందన్నారు. శ్రీతేజ్ 72 గంటల నుంచి వెంటిలెటర్ లేకుండా ఉన్నాడు. పరిహారం సొమ్ము సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# సంపాదకీయం

## వెండితెరకు వెలుగు

మట్టి మనుషుల జీవిత గాథలతో వెండితెరకు కొత్త సొబగులు అద్దిన శ్యామ్ బెనెగల్ మరణంతో భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఒక అధ్యాయం ముగిసింది. కమర్షియల్ హంగులతో ఆకాశపు హద్దులు దాటే బాలీవుడ్ చిత్రాలను నేలకు దించి సామాన్యుల చెంత నిలపడమే కాకుండా, వారి జీవితాలనే వెండి తెరకు నిలువెత్తు కాన్వాస్‌గా మలచిన ఘనత శ్యామ్ బెనెగల్‌ది! అంకుర్, నిశాంత్, మంథన్, భూమిక, సుస్మన్, మండి%ొ%ఇలా చెప్పుకుంటూ పోతే సామాన్యుడికి పట్టం కట్టిన ఆయన సినిమాలు ఎన్నో! శ్యామ్ పూర్తి పేరు బెనెగళ్ల శ్యామసుందర రావు. కర్ణాటకకు చెందిన ఆయన తండ్రి బెనెగళ్ల శ్రీధర్ హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. అలా తెలుగువాడైన శ్యామ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందారు. చిన్నతనం నుండి ఆయన సినిమాల మీద, సామాజిక సమస్యల మీద ఆసక్తి చూపేవారు. సినీ రంగ ప్రవేశం తరువాత కూడా ఆయన సామాజిక సమస్యలనే తన కథా వస్తువులుగా మార్చుకున్నారు. జిలుగు వెలుగుల బాలీవుడ్ మాయాజాలానికి కొత్త గ్రామర్ నేర్పారు. మానవ సంబంధాల గాథలతో వెండితెరకు కొత్త గ్లామర్‌ను జోడించారు. అందుకే ఆయన సినిమాలు సామాజిక వివక్షలో కూరుకుపోయిన నిస్సహాయులకు గొంతుగా మారాయి. వాటిలో తెలంగాణ ఆత్మ కనిపించింది. అవి గుజరాత్ రైతుల గౌరవ పోరాట వేదికలయ్యాయి. మహిళల, దళితులతోపాటు ఎందరో బాధా సర్ప ద్రష్టుల గాథలకు దృశ్యరూపమయ్యాయి. వెరసి అసలు, సిసలు భారతీయతను ఆవిష్కరించాయి. ఫ్రెంచ్, ఇటాలియన్ నియో రియలిస్టిక్ సినిమాలతో స్ఫూర్తి పొందిన శ్యామ్ బెనెగల్ భారతీయ గ్రామీణ జీవితాన్ని తన సినిమా సృజనకు ఆలంబన చేసుకున్నారు. అప్పటివరకు దృశ్యరూపం ఇవ్వడానికి ఎవరూ సాహసించని ఫ్యూడల్ వ్యవస్థ వికృత రూపాన్ని, నిర్బంధ వెట్టి చాకిరీని, కులరక్కసి వికృత కోరలను తనదైన శైలిలో శ్యామ్ సినిమాలుగా తీయడం కలకలం రేపింది. ఒక్కసారిగా సామాజిక వాస్తవికతను చర్చనీయాంశం చేసింది. అంకుర్ (1974) చిత్రం ద్వారా షబానా అజ్మీని ఆయన వెండితెరకు పరిచయం చేశారు. తెలంగాణలోని ఫ్యూడల్ పరిస్థితులు, దోపిడిపై తీసిన చిత్రమిది. సినిమా చిత్రీకరణ కూడా తెలంగాణ జిల్లాలోనే ఎక్కువ భాగం సాగింది. ఈ సినిమా జాతీయ ఉత్తమ ద్వితీయ చిత్రంగా ఎంపికైంది. షబానా అజ్మీకి ఉత్తమ నటి పురస్కారం దక్కింది. ఇలా అనంత్ నాగ్, నసీరుద్దీన్ షా, స్మితా పాటిల్, ఓంపురి, కుల్‌భూషణ్ ఖర్బందా, అమ్రీష్ పురి వంటి నటులను కూడా ఆయన తీర్చిదిద్దారు. గుజరాత్‌లో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందిన తీరు గురించి తీసిన సినిమా మంథన్ (1976). ఈ చిత్ర కథ విన్న గుజరాత్ రైతులు దాదాపు ఐదు లక్షల మంది తలో రెండు రూపాయల వంతున ఈ సినిమాకు పెట్టుబడి పెట్టారు. అలా అంతమంది రైతుల ప్రత్యక్ష భాగస్వామ్యంతో రూపుదిద్దుకున్న సినిమా బహుశా ఇదొక్కటే కావచ్చు. భూమిక చిత్రంలో మహిళ యెక్క అంతర్గత కల్లోలాన్ని అనితరసాధ్యమన్న రీతిలో శ్యామ్ బెనెగల్ తెరకెక్కించారు. స్మితా పాటిల్‌కు ఈ చిత్రం ద్వారా తొలిసారి జాతీయ అవార్డు లభించింది. సుభాష్ చంద్రబోస్ గురించి 2005లో, బంగ్లాదేశ్ తొలి అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రెహ్మాన్ గురించి 2023లో తీసిన సినిమాలు కూడా విమర్శకుల ప్రశంసలు పొందాయి. అదే ఆయన చివరి సినిమా! ఇలా 1970లలో ఆయన చేసిన సినీరంగ ప్రవేశం భారతీయ చలనచిత్ర చరిత్రలో కొత్త అధ్యాయాన్ని నెలకొల్పింది. అప్పటి నుండి సోమవారం సాయంత్రం కన్ను మూసేంత వరకు ఆయనది అదే ఒరవడి. తనకు 90 ఏళ్లు వచ్చాయని, ఆరోగ్యంగానే ఉన్నానని, శరీరం, మనసు సహకరించినంత కాలం సినిమాలు తీయాలన్నదే తన కోరికని ఈ నెల 14వ తేదీన తన పుట్టినరోజు సందర్భంగా ఆయన చెప్పారు. ఈ మాటలు చెప్పి పది రోజులు గడవకుండానే మన మధ్య లేకుండా పోవడం బాధాకరం! అవినీతి, సనాతన ధర్మం, ఆధునికత, మహిళా విముక్తి తదితర అంశాలను తన రచనలు, సినిమాల ద్వారా శ్యామ్ బెనెగల్ చర్చకు పెట్టి సమాంతర సినిమాకు గుర్తింపు తీసుకువచ్చారు. సమాజం పట్ల ఉన్న నిబద్ధతను ప్రతి సినిమాలోనూ చాటుకున్నారు. భారత చలన చిత్ర రంగానికి సరికొత్త దశను దిశను నిర్దేశించిన పురోగామిగా ఆయనను భావి తరాలు గుర్తుంచుకుంటాయి.

# అందరూ అంబేడ్కర్ ఆరాధకులే!




డిసెంబరు 17న రాజ్యసభలో హెూం మంత్రి అమిత్ షా, కాంగ్రెసుని ఎద్దేవా చేస్తూ, “అంబేద్కర్! అంబేద్కర్! అంబేద్కర్! అంబేద్కర్! అంబేద్కర్! అంబేద్కర్!’ అనడం ఇప్పుడు కొందరికి ఒక ఫ్యాషన్ అయింది. అదే, దేవుడి పేరుని అన్నిసార్లు పలికితే, ఏడు జన్మలవరకూ (‘సాత్ జనమ్ తక్’) వాళ్ళకు స్వర్గం దొరుకుతుంది” అన్నాడు! దానికి నిరసనగా ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, “అమిత్ షా, అంబేద్కర్‌ని (‘అంబేద్కర్ ఏమన్నా దేవుడా, అన్నిసార్లు అనడానికి?’ అనే అర్థంతో) అవమానించాడు కాబట్టి, ఆయన క్షమాపణ చెప్పాలి! అమిత్ షా, మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలి! ప్రధానమంత్రి ఆయన్ని మంత్రిగా తీసివెయ్యాలి!” అని ప్రదర్శనలు చేశారు. కాంగ్రెసు వారి నిరసనలకి వ్యతిరేకంగా, బీజేపీ ఎంపీలు కూడా పోటీ ప్రదర్శనలు చేశారు. ఈ రెండు పార్టీలూ, వాటి మిత్రపక్షాలూ చేసిన, చేస్తున్న వాదనలు ఇలా ఉన్నాయి: అంబేద్కరు రాజ్యాంగశిల్పి! ఆయన్ని మీరు (బీజేపీ) అవమానించారు. అసలు మీకు రాజ్యాంగం మీద నమ్మకమే లేదు. మీ నమ్మకమంతా మనుస్మృతి మీదే! ఆ మనుస్మృతి పుస్తకాన్ని అంబేద్కరు, 1927 డిసెంబరు 20న తగలపెట్టేశాడు. 1949 డిసెంబరులో, మీ ఆరెస్సెస్ వాళ్ళూ, హిందూమహాసభ వాళ్ళూ, అంబేద్కరు దిష్టిబొమ్మని తగలబెట్టారు. అంబేద్కరు రాసిన రాజ్యాంగం అంతా విదేశీయమైనదని దాన్ని ఖండించారు. మీ పదేళ్ళ పాలనలో, ఎస్సీల మీదా, ఎస్టీల మీదా 30 వేల, 4 వందల దాడులు జరిగాయి. అంబేద్కర్ పెట్టిన రిజర్వేషన్లని క్రమంగా రద్దు చెయ్యాలని కుట్ర పన్నుతున్నారు.” ఈ రకంగా సాగింది కాంగ్రెస్ వాదన!అంబేద్కర్‌ని కాంగ్రెస్ గతంలో రెండుసార్లు ఎన్నికల్లో ఓడించింది. ‘భారత రత్న’ లాంటి అత్యున్నత బిరుదుల్ని మీ కుటుంబ సభ్యులకే మీరే ఇచ్చుకున్నారు గానీ, మహా మేధావి అయిన అంబేద్కరుకి ఇవ్వలేదు. 1990లో, వీపీ సింగ్ ప్రభుత్వం మా పార్టీ మద్దతుతో నడుస్తూ, ఆ గొప్ప బిరుదుని అంబేద్కరుకి ఇచ్చింది. అప్పట్లో, కర్ణాటకలో ఐదేళ్ళపాటు జరిగిన మీ పాలనలో ఎస్సీ, ఎస్టీల మీద దాదాపు తొమ్మిదివేల దాడులు జరిగాయి. 1940లో అంబేద్కరు, పాకిస్తాన్ గురించి రాస్తూ, ‘ఇస్లాం మతం%–% మనుషుల్ని ముస్లింలుగానూ, ముస్లింలు కాని వారుగానూ విభజిస్తుంది’ అని విమర్శించాడు. మీరేమో, ఓట్లకోసం మమ్మల్ని మతతత్వవాదులుగా విమర్శిస్తూ, హిందువులకు వ్యతిరేకంగా ముస్లింలను బుజ్జగిస్తున్నారు. 1939లో అంబేద్కరు, ఆరెస్సెస్ ఆఫీసుని సందర్శించి, వారి శాఖల్లో, కుల వివక్షలేదని గమనించి ప్రశంసించాడు.” ఇది బీజేపీ వాదం ఈ రకంగా, రెండు ప్రధాన పార్టీల కూటములూ పరస్పరం%–% అంబేద్కరుని మీరు అవమానించారంటే.. కాదు మీరు అవమానించారని, ఒకరినొకరు పరుషపదాలతో వాదులాడుకున్నారు.

ఇంగ్లీషూ, హిందీ టీవీల డిబేట్లలో, రెండు కూటముల మేధావి సమర్థకులు కూడా గొంతులు చించుకుని, ‘అంబేద్కర్ ఆశయాలను ఆచరించేది మేమంటే, మేము’ అని పోటీలు పడి చెప్పుకున్నారు. కానీ, కొన్ని వాదనలకు ఇరు పక్షాలూ జవాబులు చెప్పలేకపోతున్నాయి. అయినా, కొన్నిటికి చరిత్రనించీ ఆధారాలను చూపుతున్నారు. ఉదాహరణకి, 1949 సెప్టెంబరు 7న, తనని కలిసిన ఆనాటి ఆరెస్సెస్ అగ్రనాయకుడైన గురు గోల్వాల్కర్‌తో అంబేద్కరు ఏమన్నాడో కాంగ్రెస్ సమర్థకులు ఆ మాటల్ని కోట్ చేశారు. “ఆరెస్సెస్ ఒక విషవృక్షం లాంటిది. అది పీష్వాల పాలనని కలగంటున్నది! నేను దానితో ఉండడం సాధ్యం కాదు” అని అంబేద్కరు అన్నాడని పాత పుస్తకాల నుంచీ, బీజేపీ వ్యతిరేకులు రుజువు చూపుతున్నారు! కొందరు కొన్నిటికి ఏ ఆధారాలూ చూపకుండా మాట్లాడుతున్నారు. ఆరెస్సెస్‌లో, కుల వివక్ష లేదని అంబేద్కర్ మెచ్చుకున్నాడనే దానికి, బీజేపీ సమర్థకులు తారీకులూ దస్తావేజులూ చూపలేదు! రెండు పార్టీలూ చేసిన వాదనలలోనూ, కొన్నిటిని చెప్పి, కొన్నిటిని మరుగుపరిచీ చేసిన వాదనలు కూడా ఉన్నాయి. ఉదాహరణకి, ‘పాకిస్తాన్ లేదా దేశ విభజన’ అనే పుస్తకంలో (సంపుటి%–%8, పేజీ%–%358), అంబేద్కరు ఇస్లాం గురించి చేసిన విమర్శ గురించి మాత్రమే మాట్లాడి, అదే పుస్తకంలో అంబేద్కరు హిందూమతం గురించి విమర్శ చేసినా, దాని గురించి బీజేపీ వారు మాట్లాడడం లేదట! ఇది, కాంగ్రెస్ వారి విమర్శ. “హిందువులు ఏమన్నా చెప్పనీ, హిందూ మతం అనేది స్వేచ్ఛా, సమానత్వమూ, సోదరభావమూ అనే వాటికి వ్యతిరేకమైనదే. ఆ రకంగా, అది ప్రజాస్వామ్యంతో పొసగదు (ఇన్ కంపాటిబుల్)” %–% ఈ మాటలు అంబేద్కరు అన్నాడని బీజేపీ వ్యతిరేకులు చూపే రుజువులు ఈ కూటములు రెండింటిలోనూ, అంబేద్కర్ పట్ల చూపే ఆరాధనాభావం గురించి రకరకాల వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. ఆ రెండు పార్టీల ఆరాధనా ప్రకటనలూ నిజం కావనీ, ఏ రాజకీయ పక్షమూ, ఆయన ఆశయాల ప్రకారం నడవడం లేదని, కొందరు మేధావుల అభిప్రాయం. రెండు పార్టీలూ కూడా, రాజకీయ అవకాశవాదాలతో ఉన్నాయని కూడా ఆ మేధావుల అభిప్రాయం. దళిత ఓటర్లకి ఆరాధ్యదైవమైనవాడిగా ఉన్న అంబేద్కర్‌ని స్వంతం చేసుకుంటే, దాని వల్ల దళిత ఓట్లన్నీ ఎక్కువ శాతం తమకు పడతాయనేది పార్టీలకు తక్షణ ఎత్తుగడ అని మరో అభిప్రాయం ఇక్కడ ఎవరికైనా ఒక ప్రశ్న వస్తుంది. రావాలి. అధికారం కోసం తీవ్ర ఘర్షణపడే రెండు పార్టీలు, ఒకే వ్యక్తిని ‘నా వాడు’ అంటే, ‘నా వాడు’ అని పోటీలు పడి చెప్పుకుంటున్నారంటే, దానికి అర్థం ఏమిటై ఉంటుంది? ఆ వ్యక్తికి ఉన్న భావజాలంలో ఏదో ఒక అంశమో, కొన్ని అంశాలో, ఇరుపక్షాలకూ అవసరమైనవై, అంగీకారమై ఉండివుంటాయి. ఉదాహరణకి%–% ఈ విషయంలో కాంగ్రెస్ సంగతి చూద్దాం. 1945 జూన్‌లో అంబేద్కరు ఒక పెద్ద పుస్తకం రాశారు. ఏమనీ? “కాంగ్రెస్సూ, గాంధీ, అస్పృశ్యులకు ఏమి చేశారు?” అని అద్భుతంగా విమర్శిస్తూ రాశారు అంబేద్కరు. అది రాసిన రెండేళ్లకే ఆంబేద్కరుని గాంధీ సలహా మీద నెహ్రూ ఆహ్వానించగా, అప్పటిదాకా తను కాంగ్రెస్ మీద చేసిన విమర్శని పక్కన పెట్టి అంబేడ్కర్, కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా చేరారు. చేరిన కొన్ని వారాలకే, కొత్త రాజ్యాంగం రాయడానికి ఏర్పాటుచేసిన కమిటీకి చైర్మన్‌గా కూడా అయ్యారు. చైర్మన్ హెూదాలో 25%–11–%1949న కాంగ్రెస్ పార్టీని అంబేద్కర్ ఇలా పొగిడారు… “ఈ రాజ్యాంగం పని ఎటువంటి గందరగోళానికీ ఆస్కారం లేకుండా ఒక పద్ధతిలో, ఒక క్రమశిక్షణతో నడవడానికి, రాజ్యాంగ సభలో కాంగ్రెస్ పార్టీ ఉండడమే కారణం. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ వల్లనే, రాజ్యాంగంలో ప్రతీ అధికరణమూ ఎలా ఉంటుందో, ప్రతీ సవరణా ఎలా జరుగుతుందో ఖచ్చితంగా తెలిసేలాగ, డ్రాఫ్టింగ్ కమిటీ ఈ రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టగలిగింది. కాబట్టి, రాజ్యాంగం డ్రాఫ్టు, ఎటువంటి ఆటంకాలూ లేకుండా రావడానికి ఖ్యాతి అంతా కాంగ్రెస్ పార్టీకే చెందుతుంది.” ఇంతలా తమ పార్టీని ప్రశంసించిన అంబేద్కర్‌ని, కాంగ్రెస్ వారు స్వంతం చేసుకున్నారు. తమతో విభేదించి, నాలుగేళ్ళ తర్వాత వెళ్ళిపోయినా అంబేద్కర్‌ని, ‘రాజ్యాంగ శిల్పి’ అని పిలుచుకుంటూనే ఉన్నారు! ఆయనకి ‘భారత రత్న’ ఎందుకు ఇవ్వలేదో మాత్రం చెప్పరు.

# చైనాను కవ్విస్తున్న అమెరికా!

డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పదవీ బాధ్యతలు స్వీకరించేందుకు గడువు జనవరి 20వ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ అమెరికా ప్రభుత్వం చైనాను రెచ్చగొట్టేందుకు పూనుకుంది. ఒక వైపు పశ్చిమాసియాలో ఎమెన్ మీద దాడులకు దిగుతూ అవసరమైతే ఇరాన్ సంగతి చూస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్ బెదిరింపులకు పాల్పడుతున్నాయి. మరోవైపు చైనాతో గిల్లికజ్జాలకు అమెరికా దిగింది. చైనా మిలిటరీ గురించి అతిశయోక్తులతో నివేదికలను రూపొందించి ఆ సాకుతో తిరుగుబాటు రాష్ట్రమైన తైవాన్‌కు మరిన్ని ఆయుధాలను అందించేందుకు పూనుకుంది. స్వంత చట్టం మేరకు తైవాన్‌లో ఇంధనం నింపుకొనే పేరుతో యుద్ధ విమానాల రాకపోకలకు రంగం సిద్ధం చేస్తున్నది. పక్కనే జపాన్, దక్షిణ కొరియాలో దాని సైనిక స్థావరాలు ఉండగా తైవాన్‌కు రావాలని చూడటం చైనా సహనాన్ని పరీక్షించటం తప్ప మరొకటి కాదు. ఈ పూర్వరంగంలోనే సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలను కాపాడుకొనే తమ సత్తాను ఎవరూ తక్కువగా అంచనా వేయవద్దని చైనా బుధవారం నాడు హెచ్చరించింది. శాంతియుతంగా విలీనం కావాల్సిన తైవాన్ ప్రాంతాన్ని బెదిరింపులతో సంప్రదింపులకు వచ్చే విధంగా చైనా మిలిటరీని తీర్చిదిద్దుతున్నదని అమెరికా రక్షణశాఖ పెంటగన్ 2024నివేదికలో ఆరోపించింది. దాన్ని సాకుగా చూపి తైవాన్‌కు మరిన్ని ఆయుధాలు అందచేసేందుకు వేసిన ఎత్తుగడ ఇది. అమెరికా జాతీయ రక్షణ అధికార చట్టం ప్రకారం 2025 సంవత్సరంలో తైవాన్‌కు ఆయుధాలు అందించేందుకు గాను పెంటగన్ నివేదికలో చైనా ముప్పు అంటూ ప్రతికూల సమాచారాన్ని చొప్పించారని, తమ అంతర్గత వ్యవహారాల్లో మూడవ



పక్ష జోక్యాన్ని సహించేది లేదని చైనా ప్రభుత్వంలోని తైవాన్ వ్యవహారాల శాఖ కార్యాలయం ప్రకటించింది. ప్రపంచంలో చైనా ఒకే ఒక్కటి ఉంది. తైవాన్ దానిలో భాగం. ఒకే చైనా అన్న అవగాహనను అంగీకరించిన అమెరికా ఆమేరకు తమతో కలసి గతంలో విడుదల చేసిన మూడు ప్రకటనలకు కట్టుబడి ఉండాలని చైనా డిమాండు. అమెరికా చర్యలు దాన్ని ఉల్లంఘించేవిగా ఉన్నాయి. తైవాన్ స్వాతంత్ర్యం గురించి తప్పుడు సంకేతాలు పంపవద్దు, తైవాన్‌లో అధికారంలో ఉన్న పార్టీ అమెరికా అండచూసుకొని రెచ్చిపోతే తగిన ఫలితం అనుభవించాల్సి ఉంటుందని, విలీన చారిత్రక క్రమాన్ని ఆపలేరని కూడా చైనా హెచ్చరించింది. మిలిటరీని చూపి చైనీయులు బెదిరిస్తున్నారని దానికి ప్రతిగా తైవాన్‌తో కుదుర్చుకున్న రవాణా సేవల ఒప్పందం మేరకు అమెరికా మిలిటరీ విమానాలకు ఇంధనాన్ని తైవాన్‌లో నింపాలని కొందరు అమెరికన్ మిలిటరీ అధికారులు ప్రభుత్వాన్ని కోరారు. అంటే అవసరం లేకపోయినా ఆ సాకుతో తైవాన్‌కు యుద్ధ విమానాల రాకపోకలను నిర్వహించాలని చెప్పటమే. అమెరికా నివేదికల్లో రాసుకున్నదాని ప్రకారం 2022, 23 సంవత్సరాలలో పదిహేను వందల చైనా మిలిటరీ విమానాలు తైవాన్ ప్రాంత గగనతలంలో తిరిగాయట! అదే విధంగా అమెరికా కూడా తైవాన్ స్వాతంత్ర్యం కోరుతున్నవారికి భరోసాగా విమానాలను నడపాలని బహిరంగంగా కోరుతున్నారు. అలా గనక చేస్తే దాన్ని తమ దేశ మిలిటరీ, అంతర్గత వ్యవహారాల్లో జోక్యంగా పరిగణిస్తామని చైనా స్పష్టం చేసింది.

కమ్యూనిస్టుల నాయకత్వంలో 1949లో ఏర్పడిన జన చైనా పాలనలో తైవాన్ ఎన్నడూ లేదని కొందరు తప్పుదారి పట్టించే వాదనలు చేస్తున్నారు. 1945లోనే చైనా భద్రతా మండలి శాశ్వత సభ్యదేశంగా ఉంది. కమ్యూనిస్టుల తిరుగుబాటు సమయంలో తైవాన్‌లో తిష్టవేసిన చైనా ప్రభుత్వానికే 1970దశకం వరకు ఐరాసలో గుర్తింపు కొనసాగించారు. తరువాత కమ్యూనిస్టు చైనాను అసలైన ప్రతినిధిగా పరిగణించి తైవాన్ కూడా దానిలో అంతర్భాగమే అని ఐరాస గుర్తించింది. అప్పటివరకు ప్రధాన భూభాగంతో సంబంధాలు లేవు గనుక పరస్పరం విశ్వాసం కల్పించి విలీన ప్రక్రియ జరపాలని నిర్ణయించారు. అయితే ఇన్ని దశాబ్దాలు గడచినా అలాంటి పరిస్థితి ఇంకా రాలేదంటూనే, మరోవైపు స్వతంత్ర తైవాన్ కోరుకొనే శక్తులను అమెరికా ఎగదోస్తున్నది. ఆయుధాలు ఇచ్చి తిరుగుబాటుకు సన్నద్ధం చేస్తున్నది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలంగాణలో రెండు రోజులు మోస్తరు వానలు..!!



**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**

రాష్ట్రంలో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం రాష్ట్రంపైనా కొంతమేరకు ఉంటుందని పేర్కొన్నది ప్రస్తుతం ఈ అల్పపీడనానికి తోడుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, దీంతో రాష్ట్రంలో మోస్తరు వర్షాలు పడే చాన్స్ ఉందని తెలిపింది. ఈ ప్రభావంతో రాష్ట్రంలో మంగళ వారం వాతావరణం మారిపోయింది. మబ్బులు పట్టి చలిగాలులు వీచాయి. కాగా, వారం రోజుల కింద వణికించిన చలి.. ఇప్పుడు తగ్గుముఖం పట్టింది. ఉత్తరాది జిల్లాలు మినహా దాదాపు రాష్ట్రమంతటా కొన్ని రోజులుగా రాత్రి టెంపరేచర్లు 15 డిగ్రీలకన్నా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఇటు హైదరాబాద్ సిటీలో రాత్రి టెంపరేచర్లు 17 డిగ్రీల కన్నా ఎక్కువగా రికార్డ్ అవుతున్నాయి. మరోవైపు మంగళవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, నల్గొండ జిల్లాల్లో చాలా చోట్ల చిరుజల్లులు కురిశాయి. నల్గొండ జిల్లా మాటూరులో 1.1 సెంటీ మీటర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో 1.1 సెంటీ మీటర్ల మేర వర్షం పడింది.

**కుమ్రంభీం జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు**

రాత్రి టెంపరేచర్లు ఏడు జిల్లాల్లో 15 డిగ్రీలకన్నా తక్కువగా నమోదయ్యాయి. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో చలి ప్రభావం కనిపించింది. అత్యల్పంగా కుమ్రంభీం జిల్లా సిర్పూర్లో 12.6 డిగ్రీలు నమోదైంది. సంగారెడ్డి జిల్లా కోహిర్లో 13.2, ఆదిలాబాద్ జిల్లా బేలలో 13.3, వికారాబాద్ జిల్లా మర్పల్లిలో 13.9, నిర్మల్ జిల్లా పెంబిలో 14.3, మెదక్ జిల్లా బోడగట్టులో 14.8, కామారెడ్డి జిల్లా జుక్కల్లో 15 డిగ్రీల మేర రాత్రి ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. మిగతా అన్ని జిల్లాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకన్నా ఎక్కువగా నమోదయ్యాయి. హనుమకొండ, మహబూబాబాద్, వరంగల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో 20 డిగ్రీలకుపైగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదుకాగా.. అత్యధికంగా సూర్యాపేటలో 21.6 డిగ్రీలు రికార్డయింది. నిరుడు ఇదే రోజుతో పోలిస్తే ప్రస్తుతం రాత్రి ఉష్ణోగ్రతలు.. 4 డిగ్రీల నుంచి 7 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. హైదరాబాద్ సిటీలో రెండు రోజుల పాటు రాత్రి ఉష్ణోగ్రతలు 21 డిగ్రీలవరకు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొన్నది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 25 రామన్నపేట ప్రతినిధి**

రామన్నపేట పట్టణంలోని జియోను గాస్పల్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి హైదరాబాదు నుండి ముఖ్య సందేశకులుగా రెవ. జెస్సి బాబు విచ్చేసి క్రిస్మస్ ముఖ్య సందేశం అందించారు.ఏసుక్రీస్తు తనను తాను తగ్గించుకొని దివి నుండి భూమికి వచ్చాడు. మానవాళి రక్షణ కోసం తన ప్రాణం సిలువపై అర్పించాడు. ప్రేమ,దయా,క్షమా గుణం కలిగి మానవాళి జీవించాలని బోధించాడు.అనంతరం క్రిస్మస్ కేకు చర్చి పాస్టర్ రేపాల ప్రకాష్ మరియు కమిటీ సభ్యులు ప్రభు వర కుమార్, జెస్సీ మార్టిన్,అబ్రహం కుమార్, మేరీ జాన్,సోత్రమ్మ, హిజికియా,కృష్ణమూర్తి పాల్గొన్నారు.క్రైస్తవ సోదరీ సోదరులు పెద్ద సంఖ్యలో ప్రార్థనలు చేశారు.యువకులు పిల్లలు క్యారల్స్ పాటలు ఘనంగా ఆలపించారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట,డిసెంబర్ 25**

రాజాపేట మండలం కాల్వపల్లిగ్రామంలోబుధవారం క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు ఫాస్టర్ ఇంజ స్వామీ ఇంజశ్రీ రాములు వినోద్ లు ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ కాల్వపల్లి గ్రామానికి విచ్చేసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని యేసు దూత అని శాంతి బోధకుడని కరుణామయుడు అనీ ఐలయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిరివేలు బాలరాజు, విట్టల్ నాయక్,రాంజీ నాయక్ కేదారిగౌడ్ కళ్లెం పాండుగౌడ్ కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాగల శ్రీకాంత్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాకర్ల సుధాకర్ పెంట ఆంజనేయులు పెంట ప్రవీణ్ ఇంజ నరేష్ ఇంజ వెంకటేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఏసుక్రీస్తు నిర్మింపజేసిన ఆసియాలోనే అతిపెద్ద, అద్భుతమైన చర్చి మన తెలంగాణాలో..!!






**ప్రజా స్వేచ్ఛ**

-ఆసియా ఖండంలోనే అరుదైన విశేషాలతో అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన, ప్రపంచంలోనే రెండో అతి పెద్ద చర్చిగా గుర్తింపు పొందిన చర్చి క్రీస్తు జ్యోతి చర్చి.

-ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కరుణాపురంలో ఉన్న క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం యొక్క విశేషాలను తెలుసుకుందాం వన్ ఇండియా తెలుగు ఎక్స్‌క్లూజివ్ కథనంలో

**ఆసియా ఖండంలోనే అద్భుత నిర్మాణం**

వరంగల్ శివారులో కరుణాపురంలో మొత్తం 22 ఎకరాల సువిశాల ప్రాంగణంలో 9 ఎకరాల స్థలంలో క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరం నిర్మితమైంది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చిగా అత్యంత విశేషాలు ఉన్న చర్చిగా దీనికి పేరు ఉంది. 2016 జూన్ 11వ తేదీన రేకులతో నిర్మించాలని భావించి మొదలుపెట్టిన ఈ చర్చి ఎవరు ఊహించని విధంగా అద్భుత నిర్మాణంగా మారింది. చర్చి నిర్మాణానికి 150 కోట్ల రూపాయలను నిర్వాహకులు ఖర్చు చేశారు.

**150 కోట్లతో అద్భుత నిర్మాణం.. యూఎస్ నుండి డూమ్**

మొత్తం లక్ష 50 వేల చదరపు అడుగుల సువిశాల విస్తీర్ణంతో 240అడుగుల వెడల్పు 240అడుగుల ఎత్తుతో ఈ చర్చిని నిర్మించారు. ఒకేసారి ఇందులో 30వేల మంది భక్తులు ప్రార్థనలు చేసుకునేలా నిర్మాణం చేశారు. ఈ చర్చి నిర్మాణానికి ఇతర దేశాల నుంచి మెటీరియల్ తెప్పించారు. చర్చి లోపల పై భాగంలో అమర్చిన అల్యూమినియం గోపురం స్టార్ ఆకారంలో చాలా ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఈ డోమ్ అమెరికా నుండి తెప్పించారు.

**ఫ్రాన్స్ నుంచి నెక్సో సౌండ్ సిస్టం**

ఇక ఈ చర్చిలో ఫ్రాన్స్ నుంచి నెక్సో సౌండ్ సిస్టం ను ఏర్పాటు చేశారు. మందిరం లోపల అంతట రీ సౌండ్ రాకుండా సౌండ్ ప్రూఫ్ మెటీరియల్ ను వినియోగించారు. ఇక్కడికి వచ్చే భక్తుల కోసం హెలికాప్టర్ పంక తరహాలో భారీ ఫ్యాన్ లను ఏర్పాటు చేశారు. అంతేకాదు ఈ ప్రార్థన మందిరం లోపల వియత్నాం నుంచి తెచ్చిన మార్బుల్స్ వేశారు. పిల్లర్స్ నిర్మాణంలో హాలెండ్ టెక్నాలజీని వినియోగించారు.

**వజ్రాలు,ముత్యాల వినియోగం.. దీప స్తంభాలు ప్రత్యేకం**

చర్చి భవనం చుట్టూ ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని బైబిల్ లోని అనేక ఘట్టాలను తెలియజేసేలా అద్దాల చిత్రాలను రూపొందించారు. ఇక ఈ ప్రార్థన మందిరంలో చుట్టూ ఏర్పాటు చేసిన దీప స్థంబాలు వేటికవే ప్రత్యేకం. దీని నిర్మాణంలో జెరూ సలేం నుంచి తెచ్చిన మట్టిని వినియోగించారు. భవన నిర్మాణానికి ముందు శంకుస్థాపనలో వజ్రాలను వేశారు. లోపల ముత్యాలతో పొదిగిన బైబిల్ లోని రూపాలు ఉన్నాయి.

**16 వందల ఏళ్ళనాటి ఆలివ్ చెట్లు**

ఈ ప్రార్థన మందిరం ఇంత అద్భుతంగా రూపుదిద్దుకోవడంలో ఫాదర్ పాల్సన్ రాజ్ కీలక భూమిక పోషించారు. ఫాదర్ పాల్సన్ రాజ్ సాక్షాత్తు ఏసుక్రీస్తు తాము ఎవరు ఊహించని విధంగా ఈ చర్చి నిర్మాణానికి దోహదం చేశారని ప్రపంచంలోనే గుర్తింపు పొందే విధంగా చర్చి నిర్మాణం వెనుక ఈ అద్భుతమైన కళా సంపద సృష్టి వెనుక ఏసుక్రీస్తు ఉన్నాడని చెబుతున్నారు. 1600సంవత్సరాల నాటి ఇజ్రాయిల్ దేశంలోని ఆలివ్ చెట్లను ఇక్కడ పెంచుతున్నారు.

**ఏడేళ్ళ పాటు నిర్మాణం**

దాదాపు ఏడు సంవత్సరాల పాటు ఈ ప్రార్థనా మందిరానికి వచ్చే క్రీస్తు విశ్వాసకుల సహకారంతో ఇది నిర్మాణం జరిగింది. ప్రతిరోజు దాదాపు 200 మంది క్రీస్తుపై విశ్వాసంతో ఈ మందిరాన్ని నిర్మించడానికి పనిచేశారు.ఇన్ని విశేషాలు ఉన్న క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరానికి అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు కూడా వచ్చాయి. క్రైస్తవుల కోసం ఇంత గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం ఇక్కడ ఏర్పాటు కావడంతో దేశ విదేశాల నుండి ప్రముఖులు వస్తున్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**ఆకట్టుకుంటున్న క్రీస్తు జ్యోతి ప్రార్థనా మందిరం**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఏసుక్రీస్తు జన్మను తెలియజేసేలా పశు వుల పాకలో ఏర్పాటు చేసిన బాల యేసు పుట్టుక ఘట్టం ప్రస్తుతం ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. ఇందులో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఈజిప్ట్ నుంచి తెప్పించారు. యూఎస్, ఫ్రాన్స్, జపాన్, చైనా, హాలండ్, ఇజ్రాయిల్, వియత్నాం, ఇలా అనేక ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన నిర్మాణ సామాగ్రి తో, విదేశీ టెక్నాలజీతో ఈ ప్రార్థనా మందిరం సర్వాంగ సుందరంగా ఆకట్టుకుంటుంది.

# రాజపేటలో భారతరత్న వాజ్ పేయి శతజయంతి వేడుకలు.



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట,డిసెంబరు 25

భారత మాజీ ప్రధాని, భారతరత్న గ్రహిత అటల్ బీహారి వాజ్ బాయ్ 100వ జయంతి సందర్బంగా బుధవారం రాజాపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.బి అనంతరం పట్టణంలో స్వీట్ల ,పండ్లు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్ గౌడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సిద్దేశ్వర్ కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్ బెడిద కృష్ణ మాజీ శంకర్ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్ రెడ్డి కోయ ఉపేందర్ చిగుళ్ల బీరయ్య జన్నె సిద్ధులు యువ మోర్చా అధ్యక్షులు మార్కశివ కోయ మధు రంగ కర్ణాకర్ ఐరన్ శ్రీధర్ బండి సిద్ధులు శ్రీహరి కాజా తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ చైర్మన్ కుమారుడు, కూతురు వస్త్రాలంకరణ వేడుకల్లో గొంగిడి సునీత.

ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజపేట,డిసెంబర్ 25



రాజాపేట మండలం నెమిలలో బీఆర్ఎస్ మండల నాయకుడు మేక వెంకటేశ్వర్ రెడ్డి కూతురు సారీ ఫంక్షన్ వేడుకల్లో బుధవారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ మాజీ మదర్ డైరీ డైరెక్టర్ వెంకట్రాంరెడ్డి,ఎర్ర గోకుల జశ్వంత్,రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిదె వీరేశం, చింతల రాజు,మోత్కుపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టగూడెం అంగన్వాడీ టీచర్ సస్పెండ్

ప్రజా స్వేచ్ఛ
ప్రతినిధి రాజాపేట,డిసెంబర్ 25

రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామంలోని అంగన్వాడి టీచర్ షహనాజి ని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం ఐసిడిఎస్ అధికారులు వివరాలు చెప్పారు.బాలామృతం పక్క త్రోవ పట్టిందని నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేసినట్లు చెప్పారు. జిల్లాలోని నాలుగు మండలాల్లో బాలామృతం అంగన్వాడీ కేంద్రాల నుండి పక్కతోవ పట్టిందని ఎస్ఓటి పోలీసులు నిర్ధారించినట్లు తెలిసింది. కల్తీ పాల విక్రయ దందా విషయంలో ఎస్ఓటి పోలీసులు ఆపరేషన్ సందర్భంగా మోత్కూరు కేంద్రంగా అంగన్వాడీ కేంద్రాల నుండి బాలామృతం పక్కదారి పట్టినట్లు తెలిసింది. దీంతో రాజపేట మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ అధికారులు, ఎస్ఓటి పోలీసులు ప్రత్యేక నిఘా తనిఖీలు చేయనున్నారు.

## హెూరేబ్ ప్రార్థన మందిరంలో



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 25 ఘట్కేసర్

మెట్రో జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ హెూరేబ్ ప్రధాన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చిలో ప్రార్థనలు చేసి క్రిస్మస్ కేకును కట్ చేసి సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు బండారి ఆనంద్ రెవరెండ్ పాస్టర్ ఎఫ్రాయిం పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంటు నగేష్ నాయక్

ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 25 శేరిలింగంపల్లి ప్రతినిధి (అశోక్



లోకరక్షకుడు యేసు క్రీస్తు జన్మదినము సందర్భంగా ఆయన విశ్వాసులు ఘనంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలను మాదాపూర్ డివిజన్ ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ వాసులు కోటయ్య, వెంకటేష్ బృందం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నగేష్ నాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ ఛైర్మెన్ జేరిపేట్ జైపాల్ లు హాజరయ్యి వారికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు చూపిన మార్గం ప్రేమా, దయ, కరుణ సాటి మనిషి పట్ల కలిగి ఉండాలని ఈ సంధర్బంగా వారు తెలిపారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నగేష్ నాయక్ మాట్లాడుతూ యేసుక్రీస్తు తను చూపిన ప్రేమ, కరుణ ద్వారా దేశమంతా విస్తరించిన దయామయుడు అని ఆయన చూపిన మార్గం అందరూ అనుసరించాలని, కరుణామయుడు యేసు క్రీస్తు జన్మదినం ను క్రిస్మస్ పర్వదినము గా జరుపుకుంటున్న ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్ లు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రత్యేక అతిథులు గా వచ్చిన వారికి ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రభు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, లింగబాబు, నాగేష్, గణేష్ యాదవ్,బ్రహ్మయ్య, సీత, కేశవ్,

## మియాపూర్ కల్వరి టెంపుల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 25 శేరిలింగంపల్లి ప్రతినిధి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కల్వరి టెంపుల్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.నగరంలో ప్రఖ్యాతిగాంచిన మియాపూర్ కల్వరి టెంపుల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా కన్నుల పండుగగా జరిపారు .ఈ ప్రసిద్ధ టెంపుల్ కు నగరం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తండోప తండాలుగా తరలి కల్వరి టెంపుల్ దారి పట్టారు. సుశిక్షితులైన వాలంటీర్ వ్యవస్థ ను కల్వరి టెంపుల్ నిర్వహకులు ఏర్పాటు చేసి విశ్వాసుల కీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. యేసు దాసులు ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బ్రదర్ అనిల్ కుమార్ క్రీస్తు సందేశాన్ని సంఘ సభ్యులకు వినిపించారు.క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే లఘు నాటికలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేలాది మంది విశ్వాసులు ఈ కార్యక్రమం లో పాల్గొని ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## మొమిన్ రోషన్ జమీర్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

మొమిన్ రోషన్ జమీర్ (అడ్వకేట్, స్టేట్ జనరల్ సెక్రటరీ మరియు సోషల్ మీడియా, లీగల్ సెల్ - లా, హ్యూమన్ రైట్స్ మరియు ఆర్టీఐ విభాగం, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐజాజ్ ఖాన్ సాహబ్ (సెక్రటరీ, టీపీసీసీ), మీర్ హాది అలీ సాహబ్ (సెక్రటరీ, రంగారెడ్డి జిల్లా, టీపీసీసీ) మరియు ఇతర నాయకులు కూడా పాల్గొన్నారు. డిసెంబర్ 25, 2024న జరిగిన ఈ కార్యక్రమం సమయంలో, హైదరాబాద్‌లోని వివిధ నియోజకవర్గాల నుండి ఇతర పార్టీల నేతలు మరియు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం పార్టీ బలోపేతానికి కీలకమైన అడుగు కావడం జరిగింది.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 25 వలిగొండ ప్రతినిధి

మండల పరిధిలోని నర్సయ్యగూడెం గ్రామంలో ఎస్టి జోసెఫ్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఫాదర్ జాన్ పహుల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ లోక రక్షకుడైన యేసు మానవాళి పాపాలు తొలగించేందుకు కన్యక గర్భమున జన్మించాడని అన్నారు.సమస్త ప్రాణులపై అంతులేని ప్రేమను చూపి కరుణామయుడు అయ్యాడని పేర్కొన్నారు.ఆయన మార్గంలో క్రిస్టియన్లు నడవడంతో పాటు,తోటి ప్రజలకు కరుణ పంచాలన్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్, క్యాండిల్ సర్వీస్,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మల దామోదర్ మాజీ ఎంపీటీసీ పసల జ్యోతి విజయానంధ్ చర్చి కమిటీ సభ్యులు కాట జోజప్ప పసల చిన్నయ్య కాటం ఇన్సెట్ గుడిసె సాలయ్య మాదాస్ ప్రసాధ్ పసల ఇన్నయ్య మాదాస్ బాలశౌరి కాట బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## కరుణామయుడు ఏసుక్రీస్తు

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 25 పటాన్ చేరు ప్రతినిధి

పటాన్చెరు కరుణామయుడు ఏసుక్రీస్తు బోధనలు, జీవితం ప్రతి ఒక్కరికి అనుసరనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు మండలం పాటి గ్రామ చౌరస్తాలో గల మరనాత చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. విశ్వ శాంతి దూత, దేవుని కుమారుడు భూమి మీద అడుగు పెట్టిన శుభదినం అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పరమత సహనం, దైవ చింతన అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు వెంకటేష్, ధనరాజ్ గౌడ్, చర్చి నిర్వాహకులు భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# రూ.26,999కే ఐఫోన్ 15.. ఫ్లిప్‌కార్ట్ బంపర్ ఆఫర్..!

ఐఫోన్ ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ సంస్థకు చెందిన ఐఫోన్లను కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరూ కలలు కంటుంటారు. అయితే, ఆ కలలు అందరికీ నెరవేరవు. అందుకు కారణం సాధారణ ఫోన్లతో పోలిస్తే ఐఫోన్ ధరలు చాలా ఎక్కువగా ఉండడమే. దీంతో కొందరు బెస్ట్ డిస్కౌంట్స్ కోసం ఎదురుచూసి వాటిని సొంతం చేసుకుంటుంటారు. అలాంటి వారికి ఓ గుడ్ న్యూస్. గతేడాది మార్కెట్‌లోకి వచ్చిన ఐఫోన్ 15 పై ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఊహించని డీల్‌ను ప్రకటించింది. రూ.69,990 విలువైన ఈ ఫోన్‌ను రూ.27వేలకే అందిస్తోంది.సాధారణంగా 15 128+ ధర రూ.69,990. ఈ ప్రీమియం డివైజ్ ఇప్పుడు పలు డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను కలుపుకుని కేవలం రూ. 26,999కే ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంది. ఎక్స్ఛేంజ్‌లో గరిష్ఠంగా రూ.31,500 వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని ఫ్లిప్‌కార్ట్ కల్పించింది. అందుకోసం మనం ఐఫోన్ 14ను ఎక్స్ఛేంజ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే



ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూ. 26,999కే మీ సొంతం చేసుకోవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ మినహాయింపుతో అయితే గరిష్ఠంగా 16 శాతం తగ్గింపుతో రూ.58,499కు ఫోన్ లభిస్తోంది. అంతేకాదండోయ్.. దీనిపై ఫ్లిప్‌కార్ట్ 'మినిట్స్' డెలివరీ సేవను కూడా అందిస్తోంది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో కేవలం 14 నిమిషాల్లోనే ఈ ఫోన్‌ను డెలివరీ చేయనున్నట్లు వెల్లడించింది. అయితే ఇందుకోసం అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఆఫర్ డిసెంబర్ 20 నుంచి 25 వరకు మాత్రమే అందుబాటులో ఉంది. నేటితో ఈ ఆఫర్ ముగియనుంది. ఐఫోన్ 15 గతేడాది (2023) సెప్టెంబర్‌లోలో విడుదలైన విషయం తెలిసిందే. బ్లాక్, బ్లూ, గ్రీన్, పింక్, ఎల్లో రంగుల్లో లభిస్తుందీ ఫోన్. ఐఓఎస్ 17 వర్షన్‌పై పని చేస్తున్న ఐ-ఫోన్ 15 ఫోన్.. ఆపిల్ ఏ16 బయోనిక్ చిప్ కలిగి ఉంటుంది. 6.1 అంగుళాల సూపర్ రెటీనా ఎక్స్‌డీఆర్ ఓలెడ్ స్క్రీన్, డైనమిక్ ఐలాండ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

## రుగుతున్న డిజిటల్ చెల్లింపుల ట్రెండ్.. 33శాతం పెరిగిన యూపీఐ క్యూఆర్ లావాదేవీలు..!




ఈ ఏడాది సెమీ అర్బన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని రిటైల్ షాపుల్లో యూపీఐ క్యూఆర్ లావాదేవీలు 33శాతం పెరిగాయి. దేశంలో డిజిటల్ చెల్లింపుల ట్రెండ్ పెరుగుతుందనడానికి ఇదే నిదర్శనమని పేనియర్‌బై విడుదల చేసిన నివేదిక చెబుతున్నది. వ్యాపార రుణాలు, వ్యక్తిగత బంగారం రుణాలు, ఈ ప్రాంతాల్లో సులభ నిబంధనలపై రివాల్వింగ్ ఇచ్చిన రుణాలతో సహా రుణ ఉత్పత్తుల్లో 297శాతం పెరుగుదల నమోదైంది. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఆర్థిక, డిజిటల్ సేవలు అందిస్తున్న 10లక్షల కంటే ఎక్కువ చిన్న రిటైలర్ల నుంచి సేకరించిన వాస్తవ లావాదేవీల డేటా ఆధారంగా నివేదికను రూపొందించింది.నివేదిక ప్రకారం.. బీమా పాలసీ కొనుగోలు, ప్రీమియం సేకరణ కోసం యూపీఐ క్యూర్ లావాదేవీల సంఖ్య ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు 127 శాతం పెరిగింది. అలాగే, కొత్తగా 96శాతం వినియోగదారులు పెరిగారు. పేనియర్ బై ఎండీ-సీఈవో ఆనంద్ కుమార్ బజాజ్ మాట్లాడుతూ బీమా, ఈ కామర్స్, రుణాలు తదితర సేవలు అందించేందుకు అవసరమైన సాధనాలను అందించడం ద్వారా స్థానిక రిటైలర్లకు సాధికారత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మైక్రో ఏటీఎంలు, ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ నుంచి నగదు ఉపసంహరణలు ఈ ఏడాది తగ్గుముఖం పట్టాయి. అలాగే, పీఎం కిసాన్ వంటి పథకాల కింద నగదుల బదిలీ సమయంలో ఏఈపీఎస్ ద్వారా నగదు ఉపసంహరణలు 35-45శాతం పెరిగాయి. జమ్మూ కాశ్మీర్‌లో నగదు విత్‌డ్రాలు 74 శాతం పెరిగాయి.

## ఐసీయూలో రూపీ..! ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరిక

-డాలర్ దెబ్బకు రోజుకింత పడిపోతున్న మారకపు విలువ

-మరో 4 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 85.15కు చేరిక

డాలర్ దెబ్బకు రూపాయి ఏమాత్రం నిలబడలేకపోతున్నది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా కరెన్సీతో పోల్చితే భారతీయ కరెన్సీ మారకం విలువ మళ్లీ ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది మరి. మంగళవారం మరో 4 పైసలు పడిపోవడంతో మునుపెన్నడూ లేనివిధంగా 85.15 వద్దకు చేరింది. దీంతో ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్‌లో గత 4 రోజులుగా రూపీ 85పైనే ఉంటున్నట్టైంది. గత



గురువారం తొలిసారి 85 మార్కును దాటిన విషయం తెలిసిందే. సోమవారం కూడా 7 పైసలు నష్టపోగా.. ఈ రెండు రోజుల్లో 11 పైసలు కోల్పోయింది.

### పతనం వెనుక..

డిసెంబర్ నెల ముగుస్తుండటంతో దేశీయ మార్కెట్‌లోని దిగుమతిదారులపై చెల్లింపుల ఒత్తిడి ఉంటుందని, ఈ క్రమంలోనే డాలర్లకు పెరుగుతున్న డిమాండ్.. రూపీని మరింత బలహీనపరుస్తున్నదని ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. పైగా జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రాబోతున్నారు. దీంతో మళ్లీ సుంకాల సమరం మొదలవుతుందన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఫలితంగా డాలర్ల కోసం భారతీయ దిగుమతిదారులు ఎగబడిపోతున్నారు.

# ఈ ఏడాది అత్యధిక ట్యాక్స్ పే చేసిన క్రికెటర్ ఎవరో తెలుసా..?


ప్రపంచ వ్యాప్తంగా ఈ ఆటకు ఉన్న క్రేజ్ మరే ఇతక క్రీడకూ లేదనడంలో ఎలాంటి సందేహం లేదు. క్రికెటర్లను అభిమానులు దేవుళ్లలా పూజిస్తుంటారు. వాళ్లకున్న ఫ్యాన్ ఫాలోయింగ్ సినీ తారలకు కూడా ఉండదు. క్రికెటర్లు కూడా ఈ ఆట ద్వారా బాగానే సంపాదిస్తుంటారు. తమ ఆటతీరుతోపాటు ఇతర మార్గాల ద్వారా రూ.కోట్లు అర్జిస్తుంటారు. అందుకు తగ్గట్టుగానే ఆదాయపన్ను కూడా కడుతుంటారు. ఇలా ఈ ఏడాది అత్యధికంగా ట్యాక్స్ పే చేసిన క్రికెటర్ ఎవరో మీకు తెలుసా..? ఎవరో కాదండీ మన విరాట్ కోహ్లీనే. ఈ ఏడాది ఆయన ఏకంగా రూ.కోట్ల రూపాయలను ఆదాయపన్ను శాఖకు కట్టారు.రన్ మెషీన్‌గా పేరుగాంచిన విరాట్ కోహ్లీ గురించి తెలియని వారు ఉండరు. తన ఆటతీరుతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల్ని సొంతం చేసుకున్నాడు. టీమిండియా లో టాప్ బ్యాటర్ అంటే అందరికీ ముందుగా గుర్తొచ్చేది కింగ్ కోహ్లీనే. కేవలం ఆట పరంగానే కాదు సంపాదనలోనూ అతను కింగే. క్రికెట్




ద్వారానే కాకుండా యాడ్స్, ఇతర బిజినెస్‌ల ద్వారా కోహ్లీ రూ.వందల కోట్లు సంపాదిస్తున్నాడు. అయితే, సంపాదనకు తగ్గట్టు ట్యాక్స్ పే చేస్తున్న క్రికెటర్లలోనూ కోహ్లీ ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నాడు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా పన్ను చెల్లించిన క్రికెటర్‌లలో విరాట్ కోహ్లీ తొలి స్థానంలో నిలిచాడు. కోహ్లీ ఏకంగా రూ.66 కోట్ల పన్ను చెల్లించాడు. ట్యాక్స్ రేట్ల ప్రకారం చూస్తే ఆయన ఆదాయం ఆ ఒక్క ఏడాదిలో ఏకంగా రూ.200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇక కోహ్లీ తర్వాత మాజీ క్రికెటర్ ఎంఎస్ ధోనీ రూ.38 కోట్లతో రెండో స్థానంలో నిలిచారు. సచిన్ టెండూల్కర్ రూ.28 కోట్లు, సౌరభ్ గంగూలీ రూ.23 కోట్లు, భారత జట్టు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య రూ.13 కోట్లు, రిషభ్ పంత్ రూ.10 కోట్లు, అజింక్య రహానే రూ.8 కోట్లు, బుమ్రా రూ.7 కోట్లు, శిఖర్ ధావన్ రూ.6 కోట్లు, కేఎల్ రాహుల్ రూ.5 కోట్లతో తర్వాతి స్థానాల్లో నిలిచారు.

## స్పోర్ట్స్

## భారత్-ఆస్ట్రేలియా నాలుగో టెస్ట్.. మెల్‌బోర్న్ గ్రౌండ్ పిచ్ రిపోర్ట్ ఇదే..!



బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా గురువారం నుంచి ఆస్ట్రేలియా, భారత్ మధ్య నాలుగో టెస్ట్ మొదలవనున్నది. మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే మ్యాచ్‌లో నెగ్గి.. సిరీస్‌లో పైచేయి సాధించాలని ఇరుజట్లు భావిస్తున్నాయి. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే ఇరుజట్లు చెరో మ్యాచ్‌లో నెగ్గగా.. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. పెర్త్ టెస్ట్‌లో భారీ విజయం సాధించిన టీమిండియా అడిలైడ్‌లో జరిగిన టెస్ట్‌లో బోల్తాపడింది. వర్షం కారణంగా గబ్బా టెస్ట్ డ్రాగా ముగియడంతో తృటిలో ఓటమి నుంచి బయపడింది. ఎంసీజీలో జరిగిన చివరి మూడు టెస్టుల్లో భారత్ రెండుసార్లు గెలువగా.. మరో మ్యాచ్‌ను డ్రాగా చేసుకుంది. అచ్చొచ్చిన ఎంసీజీలో వరుసగా నాలుగో సారి ఆతిథ్య జట్టును మట్టికరిపించాలని టీమిండియా భావిస్తున్నారు. నాలుగో టెస్ట్‌కు మెల్‌బోర్న్ గ్రౌండ్ పిచ్ విషయానికి వస్తే.. పిచ్‌పై గడ్డి బాగానే ఉంది. కొత్త బంతితో బౌలర్లు చూపే అవకాశం ఉంటుంది. అదనపు బౌన్స్‌తో పాటు సీమ్‌ను రాబట్టొచ్చు. బ్యాటర్లు కుదురుకుంటే మాత్రం భారీగా పరుగులు తీయొచ్చు. టాస్ కీలకంగా మారే అవకాశం ఉంటుందని క్రికెట్ పండితులు పేర్కొంటున్నారు. ఎంసీజీ టెస్టుల్లో సగటు మొదటి ఇన్నింగ్స్ స్కోరు 307. తొలుత బ్యాటింగ్ చేసిన జట్లు ఇప్పటి వరకు 117 మ్యాచుల్లో 57 సార్లు గెలిచాయి. టీమిండియా మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఎంసీజీలో మంచి రికార్డు ఉన్నది. ఇక్కడ ఆడిన రెండుటెస్టుల్లో 15 వికెట్లు పడగొట్టాడు

# బాక్సింగ్ డే టెస్టులో ఓపెనర్‌గా రోహిత్ శర్మ..!

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ మెల్‌బోర్న్‌లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో.. రెండు, మూడవ టెస్టుల్లో అతను లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసిన విషయం తెలిసిందే. మెల్‌బోర్న్ టెస్టులో కేఎల్ రాహుల్ మూడవ నెంబర్‌లో బ్యాటింగ్ చేసే ఛాన్సు ఉన్నట్లు ఓ మీడియా రిపోర్టు ద్వారా తెలిసింది. కానీ శుభమన్ గిల్‌కు చెందిన బ్యాటింగ్ ఆర్డర్‌పై ఎటువంటి ప్రకటన ఇంకా రాలేదు. ఈ మ్యాచ్‌కు ఇద్దరు స్పిన్నర్లను దించాలని ఇండియా భావిస్తున్నది. రవీంద్ర జడేజాతో పాటు వాషింగ్టన్ సుందర్ కూడా ఆడే అవకాశం ఉన్నది. ఒకవేళ సుందర్ ప్లేస్ కన్ఫర్మ్ అయితే, అప్పుడు నితీశ్ రెడ్డికి మొండి చెయ్యి




చూపాల్సి వస్తుంది.మరో వైపు ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ అరుదైన రికార్డుకు దగ్గరలో ఉన్నారు. మరో అయిదు వికెట్లు తీస్తే, అతను అంతర్జాతీయ క్రికెట్‌లో ఏడు వందల వికెట్లు తీసిన ఆసీస్ బౌలర్ల జాబితాలో చేరుతాడు. షేన్ వార్న్ 1001, గ్లెన్ మెక్‌గ్రాగ్ 949, బ్రెట్ లీ 718 వికెట్లు తీసుకున్నారు. 284 అంతర్జాతీయ మ్యాచుల్లో స్టార్క్ మొత్తం 695 వికెట్లు తీసుకున్నాడు



## ఒకప్పుడు నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్.. ఇప్పుడు టాలీవుడ్ రొమాంటిక్ హీరోయిన్..

సోషల్ మీడియాలో సినీతారలు చాలా యాక్టివ్ గా ఉంటారన్న సంగతి తెలిసిందే. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటారు. తాజాగా టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ ఫోటో అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. ఇంతకీ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.. ?ఆమె మరెవరో కాదు.. క్రేజీ హీరోయిన్ మీనాక్షి చౌదరి. ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు తెరకు పరిచయమై ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. కానీ హిట్ 2 సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ మారిపోయింది. సూపర్ హిట్ కావడంతో మీనాక్షికి తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఆ వెంటనే మహేష్ బాబు నటించిన గుంటూరు కారం సినిమాతో అలరించిన మీనాక్షి.. లక్కీ భాస్కర్, మట్కా వంటి చిత్రాల్లో నటించింది.ప్రస్తుతం వెంకటేశ్ జోడిగా సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో నటిస్తుంది. ఈ మూవీ సంక్రాంతికి విడుదల కానుంది. అలాగే తెలుగులో మరికొన్ని చిత్రాల్లో నటిస్తుంది. అలాగే ఇటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది.మీనాక్షి చౌదరి 2018లో ఫెమినా మిస్ ఇండియా, మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ ఫస్ట్ రన్నరప్. అలాగే మీనాక్షి రాష్ట్రస్థాయిలో టెన్నిస్ ప్లేయర్. కాలేజీ రోజుల్లో ఆమె ఎక్కువగా స్పోర్ట్స్ లో పాల్గొనేదట.



## క్రిస్మస్ స్పెషల్ పోస్టర్.. బాలకృష్ణ డాకు మహారాజ్ టీం ఇదే

బాలకృష్ణ ఓ వైపు గండ్రగొడ్డలి చేతబట్టి కనిపిస్తుండగా.. మరోవైపు ఊర్వశి రౌటేలా పిస్తోల్ పట్టుకుంది. బాబీడియోల్, ప్రగ్యాజైశ్వాల్, శ్రద్ధాశ్రీనాథ్ పాత్రలు ఎలా ఉండబోతున్నాయో హింట్ ఇచ్చేశాడు. తాజా లుక్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది ఇప్పటికే విడుదల చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనుంది. నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 గా తెరకెక్కుతున్న ఈ మూవీకి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మేకర్స్ క్రిస్మస్ కానుకగా స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సినిమాలోని లీడ్ క్యారెక్టర్లను పరిచయం చేశాడు.

## కుర్రభామలు కుళ్ళుకునేలా కవ్విస్తున్న ప్రణీత సుభాష్

టాలీవుడ్ లో చాలా మంది హీరోయిన్స్ కొన్ని సినిమాలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. కానీ ఆతర్వాత ఆ హీరోయిన్స్ కనిపించకుండా మాయమవుతున్నారు. అలంటి వారిలో ప్రణీత సుభాష్ ఒకరు. తన అందంతో కుర్రాళ్లను కట్టిపడేసింది ప్రణీత. ఏం పిల్లో ఏం పిల్లోడో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఈ చిన్నది ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. క్రేజీ మూవీస్ లో నటించి ప్రేక్షకులను మెప్పించింది. అందం అభినయం రెండింటితో క్రేజ్ సొంతం చేసుకుంది. ఆ మధ్యన హిందీలోనూ కొన్ని సినిమాలు చేసింది. అయితే తెలుగులోనే ఈ ముద్దుగుమ్మ బాగా ఫేమస్. సిద్ధార్థ్, మహేష్ బాబు, ఎన్టీఆర్, పవన్ కల్యాణ్, రామ్, మంచు విష్ణు వంటి స్టార్ హీరోల సినిమాల్లో యాక్ట్ చేసింది అందాల తార.మెయిన్ హీరోయిన్ గా నటించిన ఈ చిన్నది ఆతర్వాత సెకండ్ హీరోయిన్ గా అవకాశాలు అందుకుంది ఈ అమ్మడు. ప్రస్తుతం ఈ చిన్నది సినిమాలు గ్యాప్ ఇచ్చింది. పెళ్లైన ఇద్దరు పిల్లలకు తల్లి అయ్యింది ప్రణీత. ఇక సినిమాలకు దూరం అయిన ఈ చిన్నది సోషల్ మీడియా ద్వారా అభిమానులకు ఎప్పుడూ టచ్ లో ఉంటుంది. పెళ్లినా కూడా గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది. తాజాగా మరోసారి క్రేజీ ఫోటోలు షేర్ చేసింది ఈ వయ్యారి భామ.





## శ్రుతీహాసన్ క్రిస్మస్ సెలబ్రేషన్స్.. గోత్ థీమ్‌తో సరికొత్తగా.. ఫోటోస్ వైరల్..

సౌత్ ఇండస్ట్రీ స్టార్ హీరోయిన్ శ్రుతీ హాసన్ సోషల్ మీడియాలో మళ్లీ యాక్టివ్ అయ్యింది. తాజాగా క్రిస్మస్ సీజన్‌ను ఘనంగా సెలబ్రేట్ చేసుకోవటానికి సిద్ధమైంది ఈ అమ్మడు. ఈ సెలబ్రేషన్స్ ద్వారా కొత్త సంవత్సరాదిని సరికొత్త ఉత్సుకతలో ప్రారంభించటానికి ఆమె అడుగులు వేస్తున్నారు. క్రిస్మస్ పండుగను శ్రుతీ హాసన్ తనదైన శైలిలో జరుపుకోవటానికి సెలబ్రేషన్స్‌ను మొదలు పెట్టినట్లుగా తెలుస్తోంది. అందులో భాగంగానే తాజాగా శ్రుతి గోత్ థీమ్‌తో క్రిస్మస్ ఫెస్టివల్ ను తన స్టైల్లో సెలబ్రేట్ చేయటానికి రెడీ అయ్యింది.

శ్రుతీ హాసన్, తనదైన స్టైల్లో యూనిక్‌గా నిర్వహిస్తోన్న క్రిస్మస్ పండుగ వేడుకలకు సంబంధించిన ఫొటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రత్యేకమైన శైలిలో హాలీడే సీజన్‌కు స్వాగతం పలుకుతూ ఆమె అభిమానులు సహా అందిరలోనూ ఆనందాన్ని నింపింది. ఇక సినిమాల విషయానికి వస్తే 2023 శ్రుతీ హాసన్ కెరీర్‌లో బ్లాక్ బస్టర్ ఏడాదిగా చెప్పొచ్చు. వాల్తేరు వీరయ్య, వీర సింహారెడ్డి, సలార్ పార్ట్ 1 చిత్రాలు విడుదలై ఘన విజయాలను సాధించాయి. కానీ ఈ ఏడాది మాత్రం ఆమె నటించిన సినిమాలేవీ విడుదల కాలేదు. అయితే అభిమానులు మాత్రం 2025లో సరికొత్త చిత్రాల్లో ఆమెను మరింత కొత్తగా చూడొచ్చు అని అభిప్రాయపడుతున్నారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న క్రేజీ పాన్ ఇండియా మూవీ కూలీ వచ్చే ఏడాదిలోనే రిలీజ్ కానుంది. సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమాకు లోకేష్ కనకరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందనున్న సలార్ 2 చిత్రం కూడా వచ్చే ఏడాదిలో సందడి చేయనుందని సమాచారం.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492